


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

మంగళవారం | 24 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 11


## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా వాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వే నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొనుగోలు చేశానని, తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహ సిల్దార్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐటిఐ కాలనీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ
- 22 కేంద్రాల ఏర్పాటు
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**
జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె. అరుణ శ్రీ, డి. వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు . జిల్లాలో జనరల్, వొకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని, వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని, పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు, స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని, పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యా ర్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజర య్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల మిగతా 10లో..



బీర్‌పూర్ మండలంలో

## హైనా సంచారం

10




## రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

డీఆర్ఎస్‌సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

11

## ఆశవర్కర్ల ముందస్తు అరెస్టు



**కథలాపూర్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ఆశవర్కర్లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్‌కు వెళ్లే ఆశవర్కర్లను ముందస్తుగా కథలాపూర్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల సమయంలో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. కనీస వేతనం అందజేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. తక్కువ పారితోషికంతో ఎక్కువ పని చేయించుకోవడం అన్యాయమని, ఆశ వర్కర్లకు తక్షణమే గౌరవప్రదమైన కనీస వేతనాలు చెల్లించాలని ఆశ వర్కర్లు డిమాండ్ చేశారు.

## ఎంపీని కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు



**రాయికల్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన జగిత్యాల నియోజకవర్గ జగిత్యాల, రాయికల్ పట్టణ కౌన్సిలర్లు సోమవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుతో కలిసి హైదరాబాద్ లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి, కౌన్సిలర్లు కల్లెద ధర్మపురి, వేముల శ్రీనివాస్ నిమ్మల నాగరాజు, కొక్కు అనిత, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, గట్టి పెల్లి జ్ఞానేశ్వర్, కునారపు మానస భూమేశ్, తోపారపు ప్రశాంతి సురేశ్, పుర్రె శ్రీధర్, వేముల మౌనిక రాము తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తితో పాటు మానవత్వాన్ని చాటుకున్న తుంగూర్ యూత్!

**బీర్ పూర్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**



ఆటల్లో గెలవడమే కాదు, ఆ గెలుపుతో తోటివారికి సాయపడటంలోనూ తుంగూర్ యూత్ క్రికెట్ టీం సభ్యులు ఆదర్శంగా నిలిచారు. ఇటీవల కొల్వాయి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి గెలుచుకున్న 2500 ప్రైజ్ మనీని, టీం సభ్యులు స్వచ్ఛందంగా కీ.శే. బండారి చిన్న నర్సయ్యకుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. గెలిచిన సొమ్మును వ్యక్తిగత అవసరాలకు వాడుకోకుండా, ఒక పేద కుటుంబానికి అండగా నిలవాలని తీసుకున్న వీరి నిర్ణయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రేట్ యూత్.. మీ మంచి మనసుకు ధన్యవాదాలు. మీరు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాము అంటూ నెటిజన్ల ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి మరికొంత మంది దాతలు కూడా ముందుకు రావాలని తుంగూర్ యువత కోరుతోంది. మీ చిన్న సాయం ఆ కుటుంబానికి పెద్ద అండగా మారుతుంది.

# పసిపాప హత్య నిందితులకు కఠిన శిక్ష విధించాలి

## కొవ్వొత్తుల ర్యాలీతో అంబేద్కర్ చౌక్ వద్ద ఘన నివాళి

**మంథని, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :**

నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో రజక మహిళలపై జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ అమానుష ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంథని పట్టణంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, బీసీ సంఘాలు, రజక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన నిరసన ర్యాలీ అంబేద్కర్ చౌక్ వద్ద ముగిసింది. అక్కడ చిన్నారి చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ నెల 19న కొమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతర సందర్భంగా రజకులు ఆలయ దర్శనానికి వెళ్తుండగా అడ్డుకోవడంతో వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో గణేష్ అనే రజకుడు మేము ఎందుకు వెళ్లకూడదు? అని ప్రశ్నించగా, సర్పంచ్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి లు అక్కడే ఉన్న నలుగురు రజక మహిళలపై విచక్షణారహితంగా దాడి చేసి, రెండు నెలల పసిపాపను కాళ్లతో తన్ని హతమార్చారని ఆందోళనకారులు ఆరోపించారు. రజక



మహిళలపై దాడి చేయడంతో పాటు పసిపాపను చంపిన నిందితులపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సైను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుం బానికి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, సిపిఎం, బిజెపి, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, రజక సంఘాల నేతలు తగరం శంకర్ లాల్, ఏగోళపు శంకర్ గౌడ్, బూడిద గణేష్, పెండ్యాల రాంకుమార్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, ఆర్ల సందీప్, వేల్పుల గట్టయ్య, ఆరెపల్లి కుమార్, సబ్బని సంతోష్, గొబ్బూరి వంశీ, వీరబోయిన రాజేందర్, చిలువేరి సతీష్, కొండేల మారుతి, మంథని లక్ష్మణ్, మోదుకుపురం విజయ్ కుమార్, సిరికొండ నాగన్నతో పాటు మంథని రజక సంఘం నేతలు పోతరాజు సమయ్య, కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, బాపు, సాయి, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కొండపర్తి బాపు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మేడిపల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

మహిళల ఆర్థిక సాధికారతకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించి రూ.60 లక్షల వ్యయంతో ఆరు మహిళా సమైక్య (వివో) భవనాలకు శంకుస్థాపన చేశారు. గోవిందారం గ్రామంలో రూ.10 లక్షలు, కొండాపూర్‌లో రూ.20 లక్షలు, కట్లకుంటలో రూ.30 లక్షలతో భవనాల నిర్మాణం ప్రారంభమైంది. మన్నెగూడెంలో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. మహిళల గౌరవం, ఆర్థిక బలపాటే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కొంతమంది ప్రభుత్వం మంజూరు చేసిన నిధులపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనంతరం కట్లకుంట గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



**ఎండపల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

మండలంలోని గుల్లకోటలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజన్సీ (ఆత్మ) ఆధ్వర్యంలో సోమవారం రోజున రైతు వేదికలో వ్యవసాయ అధికారులు మాటోడుతూ రైతులు పంటలకు అధికంగా ఎరువులు వాడకం వల్ల వచ్చే సమస్యలపై,అలాగే నానో యూరియా వాడకంపై రైతుల పంటలకు కలిగే ఉపయోగాలు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎండపల్లి వ్యవసాయ అధికారి మహేష్, వెల్గటూర్ వ్యవసాయాధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో భారీ వర్షం

**రాయికల్ , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

రాయికల్ మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సాయంత్రం సమయంలో భారీగా ఈదురుగాలులు వీచడంతో పలు ప్రాంతాల్లో పంటలు నేలకొరిగి రైతులు నష్టపోయారు. నెలకొరిగిన మొక్కజొన్న మామిడితో రైతులు నష్టపోయారు. పూతదశలో ఉన్న మామిడి మొత్తం నేలరాలింది. పలు ప్రాంతాల్లో చేతికి వచ్చిన మొక్కజొన్న పంట కాడలు విరిగి పోవడంతో రైతులు నష్టపోయారు. భారీ ఈదురు గాలుల కారణంగా కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉరుములతో కూడిన వర్షం కురిసింది.

# కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన సర్పంచ్ మారం సునీత

**ఎండపల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

ఎండపల్లి మండల కేంద్రానికి మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల కేంద్రంలోని నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎండపల్లి సర్పంచ్ మారం సునీత జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతి పత్రం అందించారు,అలాగే, ఎండపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల హద్దుల గురించి సర్వే జరిపించి హద్దులు నిర్ణయించే విధంగా తహసిల్దార్ కి దరఖాస్తు అందజేయడం జరిగింది, నూతనంగా ఏర్పాటు అయిన ఎండపల్లి మండల కేంద్రం నకు గత రెండు సంవత్సరాల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయడం జరిగింది కానీ ఆసుపత్రికి సరిపడా భూమి ఎండపల్లిలో లేదని రాజారంపల్లికి తరలించే ప్రయత్నం జరుగుతున్నది కానీ మా గ్రామంలో ప్రభుత్వ భూమి చాలా ఉన్నది అయినప్పటికీ ఆసుపత్రి రాజారాంపల్లికి తరలిస్తున్నారని గత వారం రోజుల క్రితం మా గ్రామంలోని గ్రామస్తులు అందరూ సమావేశమై ఈ ఆసుపత్రి సమీప గ్రామానికి వెళ్ళినట్లయితే గ్రామ-స్తులు అందరం ఏకమై నిరసన తెలుపుతాం ఏకాభిప్రాయానికి రావడం జరిగింది.పై గ్రామ సమస్యలను పరిశీలించి ఎండపల్లి గ్రామానికి మంజూరైన ఆసుపత్రిని ఎండపల్లిలోనే నిర్మాణం చేపట్టే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయగలరని కోరడం జరిగింది,అలాగే వీలైనంత త్వరగా సర్వే జరిపించి ప్రభుత్వ భూముల హద్దులు నిర్ణయించుట,,అలాగే నూతనంగా ఏర్పడిన ఎండపల్లి మండల కేంద్రంలో వివిధ కార్యకలాపాలకు వచ్చు ప్రజలకు అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఇబ్బందికరంగా ఉన్న దృష్ట్యా, కరీంనగర్ ధర్మారం మీదుగా మంచిర్యాల వెళ్లే మార్గంలో మండల కేంద్రం వద్ద బస్టాండ్ నిర్మాణం ఎక్స్ ప్రెస్ బస్సులు నిలుపుదల చేయాలని అలాగే బస్ టికెట్ పైన ఎండపల్లి పేరును చేర్చాలని సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించారు,

## మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం చేసిన సోమినేని బాలు

వేములవాడ, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):



వేములవాడ పట్టణంలోని లాలా పల్లెలోని మునిసిపల్ చైర్మన్ స్వగృహంలో మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పుల్కం రాజును జిల్లాయువజన సంఘాల అధ్యక్షులు సోమినేని.బాలు, రమ, దంపతులు శాలువాతో, సన్మానం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పుల్కం రాజు బలహీన వర్గాల కోసం పనిచేస్తూ అందరి మన్నలను పొంది ముందుకువెళ్లి, భవిష్యత్‌లో మరెన్నో పదవులు పొందాలని అన్నారు.

## హెల్మెట్ భారం కాదు భద్రతే ప్రాణాధారం



వేములవాడ, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):
వేములవాడ పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు వినూత్నంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించి నిబంధనలు పాటిస్తున్న ద్విచక్ర వాహనదారులను గులాబీ పూలతో అభినందించారు. హెల్మెట్ ధరించిన వ్యక్తికి, హెల్మెట్ ధరించని వ్యక్తి చేతుల మీదుగా పూలు అందజేసి భద్రత ప్రాముఖ్యతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ హెల్మెట్ భారం కాదని, అది ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని అన్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సురేష్. ట్రాఫిక్ ఎస్సై రాజు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

చొప్పదండి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి, బీజేపీ రాష్ట అధ్యక్షులు రామచంద్రరావు అక్రమ అరెస్టులకు నిరసనగా సోమవారం చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, 8వ వార్డు కౌన్సిలర్ రాజు, 13వ వార్డు కౌన్సెలర్ జిట్టా మంగ- కుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, చల్ల అనుష్, సిరిపురం శ్రీను, తడూరి శివ,జాగిరి రాజేందర్, ఆకాష్, సాంబోజి సాయి, వడ్లూరిసుధాకర్, లక్ష్మీపతి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పెద్దరాత్‌పల్లి ఘటనతో పెద్దపల్లి మాతా శిశు ఆస్పత్రికి సంబంధం లేదు

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):
పెద్దరాత్‌పల్లి గ్రామంలో శిశువులు మిస్సింగ్ అయ్యారన్న సమాచారం నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య శాఖ సిబ్బంది గ్రామంలో ప్రత్యక్షంగా పరిశీలనలు నిర్వహించారు. విచారణలో మిస్సింగ్ అయినట్లు ప్రచారం జరిగిన శిశువులు వారి తల్లిదండ్రుల వద్దనే ఉన్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. అనంతరం శిశువులు మరియు వారి తల్లిదండ్రులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరచగా, కమిటీ ఆదేశాల మేరకు శిశువుల సంరక్షణ నిమిత్తం కరీంనగర్‌లోని శిశుగృహానికి తరలించినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని పోలీసులకు ఫిర్యాదు చేయగా ప్రస్తుతం విచారణ కొనసాగు తోందని అధి కారులు పేర్కొన్నారు. ఇక ఈ ఘటనకు పెద్దపల్లి మాతా శిశు ఆస్పత్రికి ఎలాంటి సంబంధం లేదని ఆస్పత్రి వర్గాలు స్పష్టం చేశాయి. ఆస్పత్రిని సంప్రదించే ప్రతి రోగికి అవసరమైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో జన్మించిన ప్రతి శిశువును తల్లిదండ్రులకు అప్పగించే సమయంలో సంతకాలు తీసుకుంటూ పూర్తి రికార్డులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈ ఘటనపై అధికారిక విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అపోహలు నమ్మవద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## పసికందు ప్రాణాలు తీసిన దుర్మార్గుల్ని శిక్షించాలి

శంకరపట్నం , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో రజక సంఘం నాయకులు ధర్నా చేపట్టారు నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో రజకులను గుడిలోకి వెళ్లకుండా అడ్డుకొని దాడి చేసి రెండు నెలల పసికందు ప్రాణాలు తీసిన దుర్మార్గుల్ని వెంటనే శిక్షించాలని రజక సంఘ నాయకులు నాంపల్లి తిరుపతి, నాంపల్లి రాజు నాంపల్లి శంకర్ రసమల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## తాడికల్ రైతు వేదికలో వార్డు సభ్యుల శిక్షణ



శంకరపట్నం, ఫిబ్రవరి 22( ప్రజాజ్యోతి)
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ రైతు వేదికలో మొదటి విడుతగా కొత్తగట్టు, గొల్లపల్లి, లింగాపూర్, మెట్పల్లి, కేశవపట్నం, వంకాయగూడెం, తాడికల్, ఇప్పలపల్లి, అంబాలాపూర్, కరీంపేట, చింత గుట్ట, ఏరడపల్లి గ్రామాలలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నేటి నుండి ఈనెల 27వ తేదీ వరకు పంచాయతీరాజ్ చట్టం- 2018 పై ఎంపీఓ ప్రభాకర్ అధ్యక్షతన జనరల్ ఓరియంటేషన్ శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, 9 గ్రామాల ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కాలేశ్వరం ప్రాజెక్టు ఎల్ఎంసి కాలువ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి



తంగళ్ళపల్లి , ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):
కాలేశ్వరం ప్రాజెక్టు ఎల్ఎంసి 11/4, 11/5, 11/6 సంబంధించిన కాలువ పెండింగ్ పనులను పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం దృష్ట్యా రైతుల పంట పొలాలు ఎండిపోకుండా కాలువ పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. తంగళ్ళపల్లి మం డలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బస్వాపూర్ సర్పంచ్ పుర్మాని రాజశేఖర్ రెడ్డి, పాపయ్యపల్లె సర్పంచ్ చెన్నవేణి పర్శరాములు, రామన్నపల్లి సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి అనిల్, అంకుషాపూర్ సర్పంచ్ అంచె శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీపూర్ సర్పంచ్ నాయిని సాయికృష్ణ గౌడ్, రామన్నపల్లె ఉప సర్పంచ్ గణపురం శ్రీనివాస్, యాదవ సం ఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి పాల్గొన్నారు.

## రామగుండం మేయర్ మహంకాళి స్వామిని సన్మానించిన కండెపోషం

రామగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :



రామగుండం మున్సిపాలిటీ మేయర్ గా నియమితులైన మహంకాళి స్వామిని రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలిచి, అనంతరం మేయర్‌గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన మహంకాళి స్వామికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ రామగిరి మండల కన్వీనర్ మహేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## పసి బిడ్డ మరణానికి కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎన్.హెచ్.ఆర్.సీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్

రామగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర మల్లన్న జాతరలో కులవివక్షతో జరిగిన దాడిలో రెండు నెలల పసిబిడ్డ మృతి చెందడం తీవ్ర విషాదకరమని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. రజక కుటుంబానికి చెందిన గణేష్, మౌనిక దంపతులు జాతరకు వెళ్లిన సమయంలో వారి పసికందు, తల్లి, చెల్లిపై దాడి జరగగా, ఆ ఘటనలో పసిబిడ్డ ప్రాణాలు కోల్పోయిందని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన నిందితులపై పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్న బాధిత కుటుంబాల ఆందోళనలను ఆయన ప్రస్తావించారు. ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరిం చారు.

## అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):
ఆర్ అండ్ బి శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఆర్ బీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ , ఆర్ అండ్ బి శాఖ కింద ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, నాన్ ప్లాన్ నిధులు, డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద మంజూరైన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి, మరమ్మత్తు పనులను నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రజక కుటుంబంపై దాడి అత్యంత హేయం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి కాల్వ మధుబాబు గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగ మూర్తి పటేల్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామం లో చాకలి (రజక) సామాజిక వర్గానికి చెందిన వారిపై రెడ్డి వర్గం చేసిన దాడి అత్యంత హేయమైన దని, ఇది ముమ్మాటికీ కుల అహంకారంతో కూడిన రాక్షసత్వమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లం లింగ మూర్తి పటేల్ తీవ్రంగా ఖండించారు. దైవ దర్శనం కోసం గుడికి వెళ్లిన వెనుకబడిన తరగతులపై దాడులు చేయడం ఈ కాలంలో కూడా కొనసాగడం దురదృష్టకరమన్నారు. కేవలం కుల వివక్షతో మహిళలను, పురుషులను చితకబాదడమే కాకుండా, కనీసం కనికరం లేకుండా రెండు నెలల పసికందును తన్ని చంపడం మనుషులు చేసే పని కాదని, అది రాక్షసత్వమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పసికందు మరణానికి కారణమైన వారి పై వెంటనే సెక్షన్ 302 (మర్డర్ కేసు) నమోదు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చూడాలి. బాధితు లకు తక్షణమే ప్రభుత్వం తరపున రక్షణ కల్పించాలి. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆ కుటుంబానికి రూ. కోటి రూపాయలు నష్టపరిహారం మరియు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి. ఈ ఘటనపై గౌరవ ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని ప్రత్యేక విచారణాధి కారిని నియమించాలి. కుల వివక్ష కోణంలో విచారణ జరిపి దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకూడదు. కుల వివక్షపై ఉక్కుపాదం: వేళ్లూనుకుపోయిన కుల వివక్షపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. బలహీన వర్గాల ఆత్మగౌరవం దెబ్బతింటే బీసీ సంక్షేమ సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరిం చారు. కుమ్మెర బాధితులకు న్యాయం జరిగే వరకు, దోషులు జైలుకు వెళ్లే వరకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పోరాటం కొనసాగిస్తుందని లింగమూర్తి పటేల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జ్ కాలువ మధుబాబు, తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపా ధ్యక్షులు గరిగే కోటేశ్వర్,అటికం తిరుపతి భూత్పూర్ నరసయ్య మచ్చ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుడాటిపల్లిలో గ్రామసభ



**శంకరపట్నం , ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో గుడాటిపల్లి గ్రామంలో వీధి దీపాలు పైప్ లైన్స్ డ్రైనేజీ తీపియడం శానిటైజర్ చేయడం ఉపాధి హామీ పని స్టార్ట్ చేయడం గురించి గ్రామసభలో తీర్మానం చేశారు ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ అనూష భాస్కర్ ఉపసర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి వార్డ్ మెంబర్ కొంపెల్లి ప్రమీల మామిడి గణపతి కుంట రమా, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్ కారోబారి మొగిలి, సునీత, లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## కొమ్మర దోషులను బహిరంగంగా ఉరితీయాలి

**చొప్పదండి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**



నాగర్ కర్నూల్ జిల్లాలో కొమ్మర గ్రామంలో రజక కులస్థులను దేవాల యంలోకి ప్రవేశించకుండా అడ్డుకొని పసిపాప ప్రాణాలు తీసిన దోషులను బహిరంగంగా ఉరితీయాలని తెలంగాణ రజక విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు దొంతి సారపు సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నదని, తక్షణమే వారిపై చర్యలు తీసుకోనియెడల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలందరము కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పైండ్ల శ్రీనివాస్ ,పెద్దేల్లి అనిల్, నల్లతిగల రాజేష్ ,బూతుకూరి శివ , సంబోజు సునీల్, మండలంలోని అన్ని గ్రామాల రజక సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.


## పాలకులు కాదు... సేవకులం

### లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ముస్తాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తున్నదని, అత్యవసర పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భరించలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు కోట్ల రూపాయల మేర పేద ప్రజలకు సహాయం అందించామని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఇంటికే వచ్చి చెక్కులు అందజేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ్ రెడ్డి, వార్డ్ మెంబర్ రంజాన్, నరేష్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు మిడిదొడ్డి భాను, మహేందర్ రెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గౌడ నేషనల్ డైరీ ఆవిష్కరణ



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం జై గౌడ ఉద్యమ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన జై గౌడ నేషనల్ డైరీ 2026ని జై గౌడ ఉద్యమ రాష్ట్ర అధికార ముష్కం దత్తాద్రి గౌడ్ మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు .ఈ డైరీ ప్రత్యేకత ఆల్ ఇండియా లో మొత్తం రాష్ట్రాల గౌడ కులానికి సంబంధించిన వారిని వివిధ పేర్లతో పిలువబడే గౌడుల యొక్క వివరాలను తెలుపనైనదని. ముష్కం దత్తాత్రే గౌడు రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా అధ్యక్షులు పందిర్ల లింగం గౌడ్ గంట వెంకటేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం సత్యనారాయణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల బాలా గౌడ్ చింతకింది దేవా గౌడ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో పేలిన టీవీలు

**ఎల్లారెడ్డిపేట , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ లో షార్ట్ సర్క్యూట్ తో సోమ వారం మూడు గంటల ప్రాంతాల్లో ఇంట్లో టీవీ పేలిపోయింది. ఇంటిలో ఎవరు లేని సమయంతో ఇంటి నుంచి పొగలు రావడం పక్కింటి వారు చూడగా టీవీ పేలిపోయి ఉంది ఫ్రిడ్జ్ కూడ కాళింది దాంట్లో ఉన్న నిత్యవసర సరుకులు కాలిపోయాయని తెలిపారు. కాలనీ వాసులు ఇంట్లోనే ఎలక్ట్రానిక్



వస్తువులు మీటర్లు టీవీలు ఫ్రిజ్లు కాలిపోయి నట్టుగా కాలనీవాసులు తెలిపారు. దీనంతటికీ అధికవోల్టేజ్ కారణమని చెస్ లైన్మెన్ బాలచం దర్ తెలిపారు. జరిగిన సంఘటన పైన రెవెన్యూ అధికారులకు గ్రామ సర్పంచి అందేసుభాష్ తెలియజేశారు.

### ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ తక్షణ సహాయం

బెస్త మల్లేశం తన ఇంటిలోని వస్తువులతో పాటు నిత్యవసర సరుకులు పూర్తిగా కాలిపోవడంతో చలించి పోయిన ఉపసర్పంచి తన వంతు తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం మూడు వేల రూపాయల నగదును బెస్త మల్లేశం కుటుంబ నికి అందజేశారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని పాలకవర్గం విజ్ఞప్తి చేశారు.

# పసికందును చంపిన దుర్మార్గులను ఉరితీయాలి

**రామగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :**



నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో నిర్వహించిన మల్లన్న జాతరలో చోటుచేసుకున్న దారుణ ఘటనపై పెద్దపల్లి రజక సంఘం జిల్లా సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దైవ దర్శనానికి వచ్చిన రజక కుటుంబంపై కులవివక్షతో దాడి చేసి, అమాయక పసికందు ప్రాణాలు తీసిన ఘటనను ఖండించిన ఆయన ఈ దారుణానికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని సెంటినరీ కాలనీలో పెద్దపల్లి జిల్లా రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో భాగంగా దైవ దర్శనానికి వచ్చిన రజక కుటుంబంపై అగ్రకుల అహంకారంతో దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా కొట్టడమే కాకుండా, గుడి నుంచి బయటకు తోసివేసి అవమానించారని తెలిపారు. ఈ దాడిలో మానవత్వాన్ని మరిచి ఆడబిడ్డ చేతుల్లో ఉన్న చిన్న పసికందును కూడా చూడకుండా కాలితో తన్ని హతమార్చిన ఘటన అమానుషమని అన్నారు. లోకం కూడా చూడని పసిబిడ్డను హతమార్చిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినమైన శిక్షలు విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా రజక సంఘం విద్యార్థి విభాగం నాయకుడు బండి రంజిత్ మాట్లాడుతూ ఈ ఘటన సమాజానికి మచ్చతెచ్చిందని పేర్కొన్నారు. కులవివక్షకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాదాసి శ్రీనివాస్, నాయకులు సంయుక్త, కొత్తపెల్లి రాయమల్లు, రామ గిరి మండల అధ్యక్షుడు తిరుమల రాజయ్య, సెంటి నరీ కాలనీ అధ్యక్షుడు పున్నం సమ్మయ్య, కార్యదర్శి బండి మొండయ్య, రత్నాపూర్ వార్డ్ మెంబర్ మనితేజ, అల్వాల రాజు, కొల్లూరి రాములు, కొదురుపాక భీమయ్య, దురిశెట్టి రవి, ధర్మల భూమయ్య, ధర్మల శీను, బండి ఓదేలు, దురిశెట్టి విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాజకీయ ప్రత్యామ్నాయంగా

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్

### పరిషత్ ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతా.. రాష్ట్ర కమిటీ సమావేశంలో అంబటి జోజి రెడ్డి




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ పట్టణ కేంద్రంలో మైత్రి హోటల్లో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం ఆర్ వి ప్రసాద్ అధ్యక్షత వహించగా వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజర య్యారు. ఈ సందర్భంగా అంబటి జోజి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొ ందిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుందని దానికి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల రిజల్ట్ ఉదాహరణలు అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక మున్సిపాలిటీ తో పాటు 33 స్థానాలు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు విజయకేతన్ ఎగరవేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయా అనిచితి ఉన్నదని దాన్ని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విధానాలతో తెలంగాణ రాష్ట్రంలో నూతన రాజకీయ శక్తిగా ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ఇచ్చినా స్ఫూర్తితో రానున్న పరిషత్ ఎన్నికల్లో కూడా తమ సత్తా చాటుతామని ఆయన స్పష్టం చేశారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజల ఎదుర్కొం టున్నటువంటి సమస్యల పైన పోరాటాలు నిర్వహించ డానికి తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానా లు చేయడం జరిగిందని.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికి వదిలేసి నర చేతుల వైకుంఠం చూపిస్తుందని, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తమ పార్టీలను బలోపేతం చేసుకునే పనిలో నిమధ్యమయ్యాయని ఆయన ఎద్దేవా చేశారు.ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సమ సమాజ స్థాపన దేయంగా రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రజా సమస్యలను పరిష్కారం దిశగా ముందుకు వెళ్లడానికి సంసిద్ధంగా పార్టీని తయారు చేస్తున్నమని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తేజ్ దిపరెడ్డి రాష్ట్ర నాయకులు, గొల్లపల్లి రాజుగౌడ్, రాములు యాదవ్, అంద బీరన్న, బత్తుల మధు ప్రకాష్, హకీమ్ నవిద్, సత్య రావు పాల్గొన్నారు.

## కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై ఆగ్రహం

**జమ్మికుంట, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో రజక కుటుంబంపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. చౌరస్తా నుండి బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న నేతలు, అగ్రవర్ణాల అహంకార ధోరణితో బీసీ కులస్తులపై దాడులు జరగడం అమాను షమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులపై ఉక్కుపాదం మోపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బెట రవీందర్, టంగుటూరి రాజ్ కుమార్, డాక్టర్ తిరుపతయ్య, మాదాసు మొగిలి, ఆకుల రాజేందర్, వరంగటి సదానందం, కిరణ్ కుమార్, ధర్మల శంకర్, హుజురాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ చందు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశాకార్యకర్తలని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజున ఆశా కార్యకర్తలు అసెంబ్లీ సమావేశాలు నేపథ్యంలో హైదరాబాదులో నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్నారు అని తెలుసుకొని ఎల్లారెడ్డిపేట పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు అనంతరము వదిలిపెట్టారు

# రెడ్డిల దుహంకారణ బలుపు నశించాలి



**గొల్లపెల్లి , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** గొల్లపెల్లి మండల కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ గొల్లపెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో 18 వ తారీఖున అగ్రకుల రెడ్డి దాడుల్లో మరణించిన బేబీ మౌనిక ఆత్మ శాంతి చేకూరాలని స్థానిక బస్టాండ్ కూడలి నుండి సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ రెడ్ల దుహంకారణ పట్ల ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం చాలా బాధాకరం అన్నారు దీనికి బాధ్యత వహించాల్సింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అన్ని అన్నారు నిందితులను వెనువెంటనే శిక్షించాలి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేదంటే ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు ఈ రోజుల్లో కులం కుళు ళ్ళ ఎక్కడ ఉంది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన భారత రాజ్యాంగం తో కులం లేదు అందరూ సమానమే ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు మానాల కిషన్ దువ్వాక శివ రంగు శ్రీనివాస్ గౌడ్ కచ్చు కొమరయ్య,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం ఉపాధ్యక్షులు సాతల తిరుపతి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ య- ువజన సంఘం నరసాపురం రవీందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాధర నరేష్ శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కోమల జలంధర్ బోండ్ల నాగరాజ్ దేవరకొండ కరుణాకర్ సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధు- సూదన్ పొనగంటి రాజారత్నం ప్రేమ్ సామాజిక సేవ కార్యకర్త శాతల్ల లక్ష్మణ్ బాలే అశోక్ తిరుపతి జాను,ఒడ్నాల రాజేష్ మనుపాటి రమేష్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ గొల్లపెల్లి కమిటీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో అకాల వర్షం



**ముస్తాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** ముస్తాబాద్ మండలంలో సోమవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశంలో దట్టమైన మేఘాలు కమ్ముకోవడంతో వాతావరణం పూర్తిగా మారిపోయింది. భయంకర శబ్దాలతో ఉరుములు, మెరుపులు మెరుస్తుండటంతో ప్రజలు కొంతసేపు ఆందోళనకు గురయ్యారు. చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం కొద్దిసేపు కొనసాగింది. వర్షం కారణంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. రహదారులపై తడిసిన ఉపరితలంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. తుఫాన్ ప్రభావంతో కొన్నిచోట్ల అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## గ్రామపంచాయతీ సభ్యులకు శిక్షణ

**చొప్పదండి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ (పంచాయతీ విభాగం) ఆదేశాల మేరకు మండలంలోని గ్రామ పంచాయతీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వేణుగోపాలరావు సోమవారం తెలిపారు. ఈనెల 23 నుండి 27 వరకు ఆర్నకొండ, భూపాల పట్నం, చాకుంట, దేశాయిపేట, పెద్ద కురుమపల్లి, మంగళపల్లి, రాగంపేట, రేవెల్లి సభ్యులకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 2 నుండి మార్చి 7 వరకు చిట్యాల పెల్లి, గుమలాపూర్, కాట్నపల్లి, కొలిమికుంట ,కోనేరుపల్లి, రుక్మాపూర్ ,సాంబయ్య పల్లి, వెదురుగట్ట గ్రామపంచాయతీ సభ్యులకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

## భారీ వాహన డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన

### అరైవ్ అలైవ్' రెండో దశ కార్యక్రమం నిర్వహణ



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్'ద రెండో దశ రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బసంత్‌నగర్ టోల్‌గేట్ వద్ద భారీ వాహన డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాల పాటింపు, ప్రమాదాల నివారణ, బాధ్యతాయుత డ్రైవింగ్‌పై డ్రైవర్లకు సూచనలు అందించారు. భారీ మరియు నెమ్మదిగా ప్రయాణించే వాహనాలు ఎల్లప్పుడూ రహదారి ఎడమ లేన్‌లోనే ప్రయాణించాలని, లేన్ క్రమశిక్షణ పాటించడం ద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగడమే కాకుండా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. వాహనాలను అధిగమించే సమయంలో కేవలం కుడివైపు నుంచే ఓవర్‌టేకింగ్ చేయాలని, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరమని వివరించారు. ముందున్న వాహనాన్ని దాటే ముందు తగినంత దూరం, భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా అమలు చేస్తే రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతాయని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను కొనసాగిస్తామని ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజా వర్ధన్, ట్రాఫిక్ సిబ్బంది, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలి

## మేయర్ కొలగాని శ్రీనివాస్





**కరీంనగర్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరపాలక సంస్థ మంచి నీటి సరఫరాలో భాగంగా సోమవారం రోజు నగరంలోని మానేరు డ్యాం సమీపంలో గల నగరపాలక సంస్థ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సంధర్శించారు. 14, 34, 35 ఎంఎల్ డి పంపుహౌజ్ లు, మోటారు పంపుల పనితీరును, నీటి శుద్ధీకరణ పక్రియను తనిఖీ చేసి పరిశీలించారు. నీటి శుద్ధీకరణ కేంద్రంలో వాల్స్ లీకేజీ లు, మోటారు పంపులు తదితర మరమ్మతులను అధికారులు మేయర్, కమీషనర్ల దృష్టికి తెచ్చారు. నీటి శుద్ధీకరణ ప్రక్రియ, మంచి నీటి సరఫరా, వాల్వ్ లీకేజీ మరమ్మతు పనుల పై అధికారులకు మేయర్ పలు సూచనలు చేస్తూ.... ఆదేశాలు జారీ చేశారు. హైలెవల్ కోర్టు మంచి నీటి రిజర్వాయర్ ను సందర్శించి... సంపుతో పాటు మోటార్ పంపులను తనిఖీ చేసి పరిశీలించారు. హైలెవల్ వాటర్ సప్లైలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బంది ని ఆదేశించారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ...నగరంతో పాటు విలీన గ్రామాల డివిజన్ల ప్రజలకు ప్రతి రోజు త్రాగు నీటిని సరఫరా చేసేలా నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానంగా నూతన విలీన గ్రామాల డివిజన్ల త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని తెలిపారు. మానేరు డ్యాం నీటి మట్టం 7 టీఎంసీలకు చేరడంతో... అదే నీటి సామర్థ్యం పాటించే లా ఇరిగేషన్ అధికారులను ఆదేశించామని తెలిపారు. వేసవి కాలంలో నీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ ఆక్షన్ ప్రణాళిక రూపొందించారమని... ఎక్కడ ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే త్రాగు నీటి సమస్యను పరిష్కారం కోసం 49 లక్షల నిధులను కేటాయించి టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. అవసరాన్ని బట్టి విలీన గ్రామాల డివిజన్ల త్రాగు నీటి కొసం అద్దెకు బావులు తీసుకోవడం తో పాటు ట్యాకర్ల ద్వారా నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే గతంలో వీలినం చెందిన గ్రామాల డివిజన్ల కు అమృత్ 2 పథకం లో పైపు లైన్ నిర్మాణం పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిల్టర్ బెడ్ లో సరైన పద్దతిలో క్లోరినేషన్ ప్రక్రియ చేపట్టి సురక్షిత మైన నీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీస్కునేలా ఆదేశించామని తెలిపారు. ఫిల్టర్ బెడ్ లో వాల్వ్ లీకేజీలో పాటు ఇతర మరమ్మతు పనులు వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. హై లెవల్ లోవలెవల్ నీటి సరఫరా లో ఎక్కడ ఇబ్బందులు రాకుండా అధికారులు పర్యవేక్షణ తప్పని సరి అన్నారు. వేసవి కాలం దృష్ట్యా నగర వ్యాప్తంగా ఎక్కడ లీకేజీలు ఉన్నా వాటిని ఎప్పటికప్పుడు అరికట్టాలన్నారు. లీకేజీ లేబర్ కొరతను త్వరలోనే తీరుస్తామన్నారు.

కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... సమ్మర్ ఆక్షన్ ప్రణాళిక కు సంబంధించి మంచి నీటి సరఫరా లో తీస్కోవల్సిన చర్యల పై మేయర్ తో చర్చించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫిల్టర్ బెడ్ లో మేయింటనెన్స్ వాల్వ్ లీకేజీ మరమ్మతులు పనులు చేయటం జరుగుతుందని తెలిపారు. మానేరు డ్యాం లో నిటిమట్టం తగ్గడంతో గత ఫిబ్రవరి 26 నుండి రోజు తప్పి రోజు మంచి నీటి సరఫరా చేయడం జరుగుతుందని... గ్రావిటి కింద నీటిని తీస్కోవడం ఇబ్బంది గా మారుతున్న నేపథ్యంలో త్వరలోనే 4 బూస్టర్ పంపులను ఆన్ చేస్కోని నీటి శుద్ధీకరణ కేంద్రంకు తీస్కోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రా వాటర్ సరిగా రావడం లేదు కాబట్టి... ప్రతి వేసవిలో ఎలాగైతే ఆల్టర్ నెట్ సప్లై ఎలా తీస్కుంటామే అలాగే ఈ వేసవిలో కూడ తీస్కోని ప్రజల త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి కాలం ప్రారంభం అవుతుంది కాబట్టి... ప్రజలు త్రాగు నీటిని వృధా చేయకుండ, వినియోగించుకోవాలని తెలిపారు. నీటి శుద్ధీకరణ కేంద్రం లో మిషన్ భగీరథ కు చెందిన 35 ఎంఎల్ డి ఫిల్టర్ బెడ్, 34,14,10 ఎంఎల్ డి ఉన్నాయని... ఇందులో ప్రస్తుతం 3 ఫిల్టర్ బెడ్ లు వాడుకలో ఉన్నాయని తెలిపారు. ఇందులో మరో 10 ఎంఎల్ డి ఫిల్టర్ బెడ్ ను కూడ పునరుద్దరణ చేయడం జరుగుతుందని.. అమృత్ పథకం లో పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మార్చి మాసం పనులు పూర్తి చేసి త్వరలోనే వాడుకలోకి తెస్తామని తెలిపారు. నాలుగు ఫిల్టర్ బెడ్ లు వాడుకలోకి వస్తే నగర ప్రజల త్రాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. భూస్టర్ పంపు వద్ద అమృత్ స్కీంలో రావాటర్ సంపు నిర్మాణం చేయడం జరుగు తుందని... వచ్చే సమ్మర్ వరకు దీని వినియోగం లోకి తెచ్చి... ప్రతి రోజు నీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. నగర ప్రజలకు ఎక్కడ తాగు నీటి ఇబ్బందులు రాకుండా నగరపాలక సంస్థ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మాసం గణేష్, డీఈ దేవేంధర్, ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడల్లో పోలీస్ క్రీడాకారుల సత్తా

## పతక విజేతలను అభినందించిన కమిషనర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. ప్రతిభ గల క్రీడాకారులను శాఖ తరఫున ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఆయన తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్2026లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ పతక విజేతలను వ్యక్తిగతంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటడం పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. విధి నిర్వహణతో పాటు క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ సిబ్బందికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. క్రమశిక్షణ, సమన్వయం, నిరంతర సాధనతోనే క్రీడల్లో విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి కీలకమని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో కాళేశ్వరం జోన్ నుంచి 150 మంది పాల్గొనగా 30 మంది క్రీడాకారులు మొత్తం 23 పతకాలు సాధించారు. వీటిలో 7 బంగారు, 8 వెండి, 8 కాంస్య పతకాలు ఉన్నాయి. రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 15 మంది, ములుగు జిల్లా నుంచి 5 మంది, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి 6 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి 4 మంది క్రీడాకారులు పతకాలు సాధించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో పీఎంజేజేబీవై క్లెయిమ్ చెక్కు అందజేత



**రాయికల్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన టి. రాజేందర్ కుటుంబానికి పీఎంజేజేబీవై భీమా పథకం ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సాయం అందింది. టి. రాజేందర్ పీఎంజేజేబీవై పథకంలో రూ.436 ప్రీమియం చెల్లించి ఆర్థిక అక్షరాస్యత కేంద్రంమేడిపల్లి ద్వారా చేరారు. ఇటీవల ఆయన మరణించగా, ఆ విషయాన్ని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్ గుర్తించి సంబంధిత పత్రాలను యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్‌కు అందజేశారు. మేనేజర్ నరేష్ క్లెయిమ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయించి, నామినా ఉన్న భార్య లహరికీ రూ.2 లక్షల భీమా క్లెయిమ్ చెక్కును అందజేశారు. బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ భీమా పథకాలైన పీఎంఎస్బీవై, పీఎంజేజేబీవైలో చేరి భవిష్యత్తు భద్రతను పొందాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత కేంద్రంమేడిపల్లి కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్, నవీన్, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న బకాయిలను వెంటనే చెల్లించాలి



**కథలాపూర్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):** వనకాలం మొక్కజొన్న పంట బకాయిలను వెంటనే చెల్లించాలని బిజెపి కిసాన్ మోర్చ నాయకులు డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చ కథలాపూర్ శాఖ అధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న విక్రయాలకు సంబంధించిన నగదు చెల్లింపుల్లో తీవ్రజాప్యం జరుగుతున్నందున రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను అమ్ముకొని నాలుగు నెలలైనా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో ఖరీఫ్ సాగుక అ వసరమైన పెట్టుబడికి చేతిలో చిల్లిగవ్వ లేక, ప్రైవేటు వ్య క్తులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు వేసవిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, వరి రైతులకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వరద కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయాలని లేనియెడల కిసాన్ మోర్చ అధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు కంటే సత్యనారాయణ, నరెడ్ల రవి,పిడుగు ప్రతాప్ రెడ్డి, నాయకులు కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, ఆరే శివ, బొమ్మ మధు, కంటే రాజం పాల్గొన్నారు.

# మంథనిలో నేటి నుంచి గరికపాటి ప్రవచనాలు

మంథని, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):

మహా సహస్రావధాని, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనాలు మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మంథని పట్టణంలో నిర్వహించనున్నారు. ధర్మ ప్రచార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రవచనాల నిర్వహణకు సంబంధించి దేవాలయ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మరియు అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సభా ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే గరికపాటి ప్రవచనాలకు పట్టణ ప్రజలతో పాటు



పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశముందని తెలిపారు. గరికపాటి నరసింహారావుకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు మహిళల కోలాటాలు, వేద పాఠశాల విద్యార్థుల వేద మంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలకనున్నట్లు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, కూర్చునే వసతి, విద్యుత్, పార్కింగ్ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ అరుదైన ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, అవధాని మోహన్ శర్మ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ: జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే.

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద



పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరిం చి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరు-స్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని ,గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమై నంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# కరీంనగర్ పోలీస్ క్రీడాకారుల ఘన విజయం

## 35 పతకాలతో సత్తా చాటిన పోలీస్ సిబ్బంది



కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):

గత వారం రోజులుగా సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర నాల్గవ పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో కరీంనగర్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు అసాధారణ ప్రతిభను ప్రదర్శించినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను కమిషనర్ అభినందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ క్రీడా విభాగాల్లో పోటీ పడి మొత్తం 35 పతకాలు సాధించి ఘన విజయాన్ని నమోదు చేశారని.ఈ పతకాలలో 9 స్వర్ణాలు, 13 రజతాలు, 13 కాంస్య పతకాలు ఉండటం విశేషమన్నారు,విధి నిర్వహణతో పాటు క్రీడలలోనూ తమ నైపుణ్యాన్ని చాటుతూ పోలీస్ సిబ్బంది ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు,క్రీడలు మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గెలుపు,ఓటములు సహజమని, విజేతలు జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని, ఓటమి చెందిన వారు నిరాశ చెందకుండా తమ లోపాలను సరిదిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ విజయాలు శాఖలోని ప్రతి సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఐఆర్ఎస్ అధికారి

వేములవాడ, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):

వేములవాడలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని వరంగల్ జిల్లా నర్సాపూర్ వాస్తవ్యుడు, ఇండియన్, పార్లమెంట్,ఢిల్లీలో విధులు నిర్వహిస్తున్న ఐఆర్ఎస్ అధికారి శ్రీ దూలం రవితేజ గారు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేసి, స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం అందించారు. దూలం రవితేజ గారు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు.





# రాష్ట్రస్థాయి సీఎం కప్‌లో మంథని షోటా ఖాన్ విద్యార్థుల ప్రభంజనం



మంథని, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):

రాష్ట్రస్థాయి సీఎం కప్ కరాటే పోటీల్లో మంథని జే.కే. షోటా ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభను చాటుతూ రెండు సిల్వర్ పతకాలను సాధించారు. ఈ నెల 21 నుంచి 23 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ పోటీల్లో ఇన్‌స్ట్రక్టర్ కొంద్ర నాగరాజ్ ఆధ్వర్యంలో మంథని విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ఇంద్రాణి సీనియర్ కుమితే విభాగంలో సిల్వర్ మెడల్, దేవాన్ష్ జూనియర్ కుమితే విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి మంథనికి గర్వకారణంగా నిలిచారు. విజేతలైన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం తరపున రూ.15,000 నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను జే.కే. షోటాఖాన్ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షులు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షుడు కొమురోజు శ్రీనివాస్, అలాగే పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్లు ఘనంగా అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన శంకర్‌కు డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ పరామర్శ



మంథని, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :

మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యుడు కాసర్ల శంకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ నాయకులు, సభ్యులు సోమవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయన త్వరగా కోలుకొని మళ్లీ జర్నలిజం రంగంలో చురుకుగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ సభ్యుల సంక్షేమానికి అండగా ఉంటుందని భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, మంథని మండల కన్వీనర్ మహావాది సతీష్ కుమార్, సహాయ కార్యదర్శి కిషన్ యాదవ్, సభ్యులు ఎగోలాపు సంతోష్ గౌడ్, మాదశి శ్రావణ్ కుమార్, వేణు, రవీందర్ లు పాల్గొన్నారు.

# మహిళా భవనానికి భూమిపూజ



జమ్మికుంట, ఫిబ్రవరి23( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండలం చిన్న కొమటిపల్లిలో మహిళా సంఘ భవనానికి సర్పంచ్ మూడెడ్ల కుమారస్వామి భూమిపూజ చేశారు. ఎన్జీఆర్ఎస్ పథకం కింద రూ.10 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. భవనం త్వరగా పూర్తి చేసి మహిళా సంఘానికి అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఈరోజు చిన్నకోనపల్లి గ్రామంలో వివో సంఘం బిల్డింగు నిర్మాణం కోసం ముగ్గు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినీత - శ్రీనివాస్, వార్డు సభ్యులు గుత్తికొండ రాంబాబు, ముక్కు వీరయ్య, మహిళా సంఘం సి ఎ చిత్త సంధ్య రవి, వివో సంఘం అధ్యక్షురాలు కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ గుడెపు దేవిక, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# గొల్లపల్లి బస్టాండులో రోడ్డుకు ఇరువైపు ఆక్రమణ తొలగింపు



**ఎల్లారెడ్డిపేట , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపెల్లి గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా షాపుల యజమానులు ఆక్రమణకు గురి కావడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని 15 రోజుల క్రితం పాలకవర్గం నోటీసులు అందజేశారు అయినా షాప్ లో యజమానిలో మార్పులు రాకపోవడంతో పాలకవర్గం రంగంలోకి దిగి తొలగించారు మళ్లీ ఆక్రమణకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రజా జ్యోతితో మాట్లాడుతూ షాప్ లో యజమానులు ఆక్రమణతో ఆటోలు మోటార్ వెహికల్స్ రోడ్డు పైన పెట్టడం దాని ద్వారా వాహన చోదకులు ప్రమాదానికి గురవుతున్నారని ప్రమాద నివారణకు చర్యలు చేపట్టామని తెలిపారు.

# బీమేశ్వరఆలయంలో భక్తులరద్దీ

## ఒక్కరోజులో 59,796 మంది దర్శనం




**వేములవాడ, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి కోడె మొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, కుంకుమ పూజలు తదితర మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం 6 గంటల వరకు స్వామివారిని సుమారు 59,796 మంది భక్తులు దర్శించుకోగా, కోడె మొక్కులు 4,855 నమోదైనట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు, క్యూలైన్ నిర్వహణ, ప్రసాద పంపిణీ వంటి అన్ని సౌకర్యాలను ఆలయ అధికారులు సమ-ర్థవంతంగా ఏర్పాటు చేశారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

**కొనరావుపేట,. ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**



కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిన తిరుపతి, తల్లి లక్ష్మి, ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా అలాగే తుమ్మల స్వామి పెద్ది పరశు రాములు, గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాలను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సాన-ుభూతి తెలియజేశారు వారి వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పాషా, కొనరావుపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రభాకర్ ,మాజీ జెడ్పిటిసి బండ నరసయ్య యాదవ్ ,మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్ , నాయకులు తదితరులు ఉన్నారు.

# ముస్తాబాద్‌లో ఆషా వర్కర్ల ముందస్తు అరెస్టులు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 23 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండలానికి చెందిన ఆషా వర్కర్లు తమ పెండింగ్ వేతనాలు మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆందోళనకు ముందుగా పోలీసులు జాగ్రత్త చర్యగా కొందరు ఆషా వర్కర్లను ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు సమాచారం. పలుకుబడి లేని వర్గాలకు ఆరోగ్య సేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఆషా వర్కర్లు తమకు రావలసిన వేతనాలు ఆలస్యమవుతున్నాయని, పని భారం పెరుగుతున్నప్పటికీ సరైన గుర్తింపు మరియు భద్రతా సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. అయితే ఆందోళన కార్యక్రమం శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉందని భావించిన పోలీసులు ముందస్తు చర్యగా కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ చర్యపై స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి అరెస్టులను ఖండిస్తూ, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆషా వర్కర్లను వెంటనే విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, మహిళా ఆరోగ్య కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, ఆషా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా అధికారులు చర్చలు ప్రారంభించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి



**గొల్లపెల్లి , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

సోమవారం రోజున మల్యాల మండల్ లంబాడి పల్లి గ్రామానికి చెందిన లెంకల లక్ష్మణ్ తండ్రి శ్రీనివాస్ వయసు 18 సంవత్సరాలు అనునతడు గొల్లపెల్లి మండల్ బీబీరాజుపల్లి లో తన మేనత్త చేను వద్ద పసుపు కొమ్ములు తీసుకువద్దామని తన ట్రాక్టర్లో వచ్చి తిరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తు బీబీరాజ్ పల్లె గ్రామ శివారులో తను నడుపుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి ప్రక్కనే ఉన్న పొలంలో పల్టీ కొట్టగా ట్రాక్టర్ యొక్క ఇంజన్ మీద పడి అక్కడికక్కడే చనిపోవడం జరిగినది తన తల్లి అయిన లెంకల మల్లవ్వ భర్త శ్రీనివాస్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది ఎస్ఐ ఎం.కృష్ణసాగర్ రెడ్డి గొల్లపల్లి

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు చేయుత

**రాయికల్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

రాయికల్ పట్టణ కేంద్రంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిరాశ్రాయులకు, వీధి యాచకులకు చేయూతగా ఆహార ప్యాకెట్ల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళ్తే జోగిన్ పెల్లి గ్రామంలోని నాగురి వెంకటేష్ తన రిసెప్షన్ కార్యక్రమంలో అదిక మొత్తంలో ఆహారం మిగులగా తన మిత్రులైన శివ, హరీష్ రాయికల్ అమ్మ ఫౌండేషన్ సంప్రదించగా...దాదాపు 100 మంది వీధి నిరాశ్రాయులు, వీధి యాచకులకు మిగులు ఆహారాన్ని ప్యాకెట్ లుగా చేసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, నర్సయ్య, శైలేష్, సుధాకర్, మహేందర్, క్రాంతి, రమేష్,ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.



# సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ వినతి



**మెట్‌పల్లి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. సోమవారం మెట్‌పల్లిలోని కార్మిక శాఖ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ ఆర్. కృష్ణసాగర్‌కు ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్ మాట్లాడుతూ, ఏఐటీయూసీ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు ఫిబ్రవరి 23న నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమానికి సంబంధించి ముందస్తు సమాచారం మరియు డిమాండ్లను అధికారికి తెలియజేశామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పట్ల ప్రభుత్వం మరింత శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. కార్మికుడు సహజ మరణం చెందితే రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని, ప్రసూతి సహాయం మరియు వివాహ కానుకలను రూ.1 లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే డెత్ క్లెయిమ్ ఇన్సూరెన్స్‌ను ప్రైవేటు కంపెనీలకు అప్పగించిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. సంక్షేమ బోర్డుకు కార్మిక సంఘాల ప్రతినిధులతో పాలక మండలిని తక్షణమే నియమించాలని, తెలంగాణలో అమల్లో ఉన్న జీవో నెం.12ను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే ఆందోళనకు అందరూ సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన





**గొల్లపెల్లి , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ గొల్లపల్లి మరియు కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో సోమవారం మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన 90 మందికి కంటి పరీక్షలతో పాటు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు వీరిలో 35 మందికి కంటి శుక్లాల ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు ఆపరేషన్లకు ఎంపికైన 35 మందిని రేకుర్తి కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు ఆపరేషన్ చేయించుకునే వారితో పాటు వారి వెంట వెళ్లే సహాయకులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం భోజనం మరియు వసతి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి వివరించారు ఎటువంటి ఖర్చు లేకుండా పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ నరహరి క్లబ్ సభ్యులు వైద్య బృందం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పాత వైరంతోనే పెళ్లి వేడుకలో కత్తిపోటు దాడి

## ఏసీపీ మడత రమేష్



**రామగిరి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :**

పాత కక్షలు, కుటుంబ విభేదాలతో పెళ్లి వేడుకకు వచ్చిన ఇద్దరిపై కత్తితో దాడి చేసి, ఒకరిని హత్య చేసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు రామగిరి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ వివరాలను వెల్లడించారు. బేగంపేట గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి బుర్ర రాజ కొమురయ్య(65 ) తన కొడుకు బుర్ర తిరుపతి 2011లో గుండారం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటనకు, తన బావ మొలుగూరి సత్తయ్య మరియు అతని అన్న మొలుగూరి కొమురయ్య కారణమని అనుమానంతో గత కొన్ని సంవత్సరాలుగా మనస్తాపానికి గురవుతూ కక్ష పెంచుకొని పలుమార్లు బాధితులను బెదిరింపులకు గురిచేయగా పలుమార్లు ఇరు వర్గాలకు ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 21, 2026న బేగంపేట గ్రామానికి చెందిన బుర్ర కుమారస్వామి కూతురు వివాహం సెంటినరి కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు, సత్తయ్య, కొమురయ్యలు వస్తారని తెలిసిన నిందితుడు బుర్ర రాజ కొమురయ్య ముందస్తు పథకం ప్రకారం తన ద్విచక్ర వాహనంపై ఇంట్లోని కత్తితో పాటు, తన కుమార్తెను తీసుకుని వెళ్లి కార్యక్రమం వద్దకు చేరుకున్నాడు. కుమార్తెను కమ్యూనిహాల్ వద్ద దింపి బయట వేచి చూస్తుండగా మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో కమ్యూనిటీ హాల్ నుండి బయటకు వస్తున్న మొలుగూరి సత్తయ్య, మొలుగూరి కొమురయ్యలపై వెనుక నుండి నిందితుడు బుర్ర రాజ కొమురయ్య అకస్మాత్తుగా కత్తితో దాడి చేశాడు. సత్తయ్యపై దాడి చేయగా, అతను చేతితో అడ్డుకోవడంతో కుడి చేతిపై పలుమార్లు గాయపరిచి, అనంతరం అతని అన్న కొమురయ్యపై అదే కత్తితో దాడి చేయగా, ఎడమ ఛాతీ వైపు కత్తిపోటు పడగా తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. దీంతో అక్కడున్న స్థానికులు పట్టుకుంటారనే ఉద్దేశంతో నిందితుడు కత్తితో పాటు పల్సర్ బైక్‌పై అక్కడి నుండి పారిపోయినట్లు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాగ, చికిత్స పొందుతూ మొలుగూరి కొమురయ్య మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించైనట్లు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి, నిందితుడిని పట్టుకోవడంలో గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు, రామగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు బి. రాజ్ కుమార్, అశోక్‌లు చాకచక్యంగా వ్యవహరించారని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ అభినందించారు.

# మంథని మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం

## పెండింగ్ బకాయిలు కార్మిక సమస్యలపై వినతి



**మంథని, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :**

మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు సహా మొత్తం పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సబ్బులు, నూనెలు, దుస్తులు, కూలీ బకాయిలు వెంటనే చెల్లించాలని, అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తూ నష్టపోతున్న ఎన్ఎంఆర్ కార్మికులను కాంట్రాక్ట్ లిస్టులో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ సలహా దారుడు చింతల గోవింద్, గౌరవఆధ్యక్షుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య, యూనియన్ నాయకులు మల్లేష్, చందు, గట్టయ్య, జంపయ్య, అనిల్, రాజయ్య, భాగ్య, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం



**కొనరావుపేట, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సోమవారం నాడు సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్, ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు పేద కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు అలాగే ఈ పథకం ద్వారా నిరుద్యోగులకు భూమిలేని నిరుపేదలకు ఉపాధి పొందడానికి అవకాశం ఉంటుందని కూలీలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వేసవికాలం సమీపిస్తున్నందున ఎండ తీవ్రత నుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ ,వార్డు సభ్యులు చిద్రవేణి నరేష్, రేగుల పద్మ, పంచాయతీ కార్యదర్శి రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మోకెనపల్లి శ్రీధర్, కూలీలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా, మద్యం సేవించి అల్లర్లు

## 14 మందిపై బైండోవర్ చర్యలు

## కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**



అక్రమ ఇసుక రవాణా,మద్యం సేవించి అల్లర్లకు పాల్పడుతున్న కేసుల్లో 14 మంది వ్యక్తులను సోమవారం తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు,ఇటీవల అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కన్నం అనిల్,బండారి రాజు,వడ్లకొండ రాజ్‌కుమార్, సిలివేరి శ్రీకాంత్,దర్శనాల లక్ష్మణ్‌లతో పాటు మానకొండూరు మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన తిట్ల అనిల్, వెల్ది గ్రామానికి చెందిన ఆరెల్లి సాయికుమార్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అతిగా మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వనపర్తి వంశీకృష్ణ, చాడ రామచంద్రారెడ్డి, ఆవుల శివగణేష్,చింతల మనోజ్‌కుమార్,మర్రి భరత్ చంద్ర,చిలుముల సాకేత్ రామ్,శనిగారపు ప్రణీత్‌ల ను కూడా బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ 14 మందిని కరీంనగర్ రూరల్ మండల తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి, ఒక్కొక్కరిపై లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరిగిందని సీఐ తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థుల మనసు గెలిచిన పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధుకు సన్మానం



**మంథని, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి) :**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు పాఠశాల కళాశాలలో ఈ నెల 21న ఘనంగా ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు పేరెంట్స్ కమిటీ చైర్మన్ దార మధును శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి, కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న దార మధు సేవలను విద్యార్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అలాగే డి సి ఓ ఊటూరి శ్రీనాథ్, కాశీపేట ప్రిన్సిపల్ సంతోష్ కుమార్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవి, భోదన, భోదనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎల్లమ్మ సిద్ధోగంలో ప్రభుత్వ విప్



**కొనరావుపేట, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

కోనరావుపేట మండలం బావుసాయి పేటలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి సిద్ధోగంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ సమీపంలో హైమాస్ లైట్స్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా,మండల అధ్యక్షులు పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి లు బండ నరసయ్య యాదవ్ ,గొట్టే రుక్మిణి, సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# పత్తిపాకలో దోమల నివారణకు ఫాగింగ్

**ధర్మారం, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**



మండలంలోని పత్తిపాక గ్రామంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.గ్రామంలోని ప్రధాన వీధులు,కాలనీలు,కాలువల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఫాగింగ్ చేయించారు.వర్షాకాలం నేపథ్యంలో దోమల సంఖ్య పెరిగే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నిల్వ నీరు ఉండకుండా చూసుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు.గ్రామంలో వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన చర్యలు కొనసాగుతాయని ఆమె తెలిపారు.ఉపసర్పంచ్ పూసల మల్లేశం,వార్డు సభ్యులు రేషవేణి మహేష్,గాజుల మునిందర్ కారోబార్ ఎదుల్ల.రవి,ఎదుల్ల.రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగారం పెద్ద చెరువు లోకి నీటి విడుదల

**కోనరావుపేట, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**



మలకపేట ప్రాజెక్టు కుడి కాలువ నుండి 5 ఆర్ కాల్వ ద్వారా మెట్ట ప్రాంత రైతుల కోరిక మేరకు నాగారం పెద్ద చెరువు లోకి నీళ్లు విడుదల చేసినట్లు సర్పంచ్ అప్పల నాగభూషణం తెలిపారు రిజర్వాయర్ ద్వారా పెద్ద చెరువులోకి నీటిని తీసుకురావడానికి ఎంతో కృషిచేసిన సర్పంచ్ కు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నీటి విడుదల సందర్భంగా సర్పంచ్ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు కలిసి పూజలు నిర్వహించారు నేటి విడుదలకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం రైతులు ఉన్నారు.

# బీర్‌పూర్ మండలంలో హైనా సంచారం..

## అటవీశాఖ అధికారుల హెచ్చరిక

**బీర్ పూర్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని మంగేల గ్రామ సమీప ప్రాంతాల్లో హైనా (దుప్పిలి) సంచరి స్తున్నట్లు అటవీశాఖ అధికారులు ధృవీకరించారు. గత కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో వన్యప్రాణి కదలికలు ఉన్నట్లు అందిన సమాచారంతో అటవీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అది హైనాగా నిర్ధారిం చారు. ఈ నేపథ్యంలో ధర్మపురి అటవీ క్షేత్ర అధికారి శ్రీనాథ్ గ్రామ ప్రజలకు పలు సూచనలు జారీ చేశారు. గ్రామ ప్రజలు, ముఖ్యంగా అటవీ ప్రాంతం సమీపం లో ఉండేవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఎవరూ కూడా అటవీ ప్రాంతంలోకి లేదా నిర్మానుష్య





ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లరాదని సూచించారు. పశువులను మేపే సమయంలో కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గుంపులుగా ఉండాలని కోరారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయకూడదని, దీనివల్ల వన్యప్రాణులతో పాటు మనుషులకు కూడా ప్రాణాపాయం ఉంటుందని హెచ్చరించారు. హైనా సంచారానికి సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా లేదా అది ఎక్కడైనా కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని శ్రీనాథ్ కోరారు. ప్రజలు భయాందోళన చెందకుం డా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి...

కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని, ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశు ద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్డీఓలు గంగయ్య, సురేష్,ఏసీపీ జి. కృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత అధికారులు, చీఫ్ సూపరెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



**ముస్తాబాద్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

ముస్తాబాద్ మండల్ గూడెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన ప్రధానమంత్రి ఉజ్వల యోజన ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మల్లారం సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే సర్పంచ్ తాటిపల్లి శంకర్ ఉప సర్పంచ్ దగ్గు భవిత , నవీన్ హాజరై లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ, ఉజ్వల యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలకు పొగరహిత వంట సౌకర్యం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాల మహిళల ఆరోగ్య రక్షణతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఈ పథకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గూడెం గ్రామ బిజెపి నాయకులు శ్రీనివాసరావు, జిల మల్లేశం, బెదుర ప్రశాంత్, అజయ్తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సంక్షేమ పథకాలు తమ కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## రజక కుటుంబం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఇంచార్జ్ వేల్పుల చందు యాదవ్

**జమ్మికుంట, ఫిబ్రవరి23( ప్రజాజ్యోతి ):**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మృతికి కారణమైన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని హుజురాబాద్ నియోజకవర్గం బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఇంచార్జ్ వేల్పుల చందు యాదవ్ డిమాండ్ చేశారు.. అమానుష దాడిని ఖండిస్తూ.. ఈ సందర్భంగా చందు యాదవ్ మాట్లాడుతూ..మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయమని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషాదకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్ పై ట్రాఫిక్ పోలీసుల కొరడా

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

వాహనాల నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్ పై ట్రాఫిక్ పోలీసుల సోమవారం నగరంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కార్నర్ వద్ద వాహనాల నంబర్ ప్లేట్లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 43 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీం ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫ్యాన్సీ నంబర్ ప్లేట్లు,అస్పష్టంగా ఉన్న లేదా ట్యాంపరింగ్ చేసిన నంబర్ ప్లేట్లు,ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు కలిగిన వాహనాలపై చర్యలు తీసుకున్నారు. వాహన యజమానులపై జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనల ప్రకారం సరైన నంబర్ ప్లేట్లు బిగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు, వాహన దారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్పష్టమైన నంబర్ ప్లేట్లు కలిగి ఉండాలని ఆయన సూచించారు. నంబర్ ప్లేట్లను మార్చడం లేదా అస్పష్టంగా ఉంచడం చట్టరీత్యా నేరమని, నేరాల నియంత్ర ణలో నంబర్ ప్లేట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నిబంధ నలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరం




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియలు అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ డమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రే డింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామినర్, బ్లా క్ బెల్ట్ హాజరయ్యారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారుల ను అభినందిస్తూ కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని, ఆత్మరక్షణకు తోడ్పడుతుందని అన్నారు. గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని అన్నారు. చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకో వడం వల్ల మెంటల్‌గా స్టామినా కూడా పెరుగుతుందని, రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు సత్యం, శివ,సతీష్, మమత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పసికందు ప్రాణం తీసిన కుల వివక్ష

### నిందితులను కఠినంగా శిక్షించాలి బీసీ జేఏసి చైర్మన్ దాసరి ఉష



**ఎద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

నాగర్‌కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో అగ్రవర్ణాల అహంకారానికి రెండేళ్ల రజక పసి కందు బలికావడం అత్యంత హేయమైన చర్య అని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన చేపట్టి కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దాసర ఉష మాట్లాడుతూ వంద రూపాయల టికెట్ విషయంలో జరిగిన గొడవలో స్థానిక కాంగ్రెస్ సర్పంచ్ మరియు ఇతరులు ఒక బీసీ కుటుంబంపై కులం పేరుతో దాడి చేసి,మహిళ బట్టలు చింపివేసి,చిన్నారిని కాళ్లతో తొక్కి చంపడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి తల్లిదండ్రులపైనే అక్రమ కేసులు నమోదు చేయడం పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శన మని మండిపడ్డారు. తక్షణమే నిందితులపై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, ఈ ఘటనపై హైకోర్టు జుడిషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టి వినతిపత్రం సమర్పించారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి రామ్మూర్తి, బీసీ జేఏసీ నాయకులు నల్లవెల్లి శంకర్,కొండిసతీష్, అలువాల రాజేం దర్, బీసీ జేఏసీ మహిళ అధ్యక్షురాలు సిరవైన స్వప్న, కొమరయ్య, రవి, సాగర్, రాహుల్, రవి, శ్రీను, శ్రావణ్, శ్రీనివాస్, ఆముదాల అరుణ, భాస్కర్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, డీఆర్ఎస్సీ చైర్మన్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో రోడ్డు భద్రత అంశాలపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరును చైర్మన్ సమీక్షించి, సిగ్నల్స్ మరమ్మత్తులకు సంబంధిత ఏజెన్సీకి నోటీసులు జారీ చేసినట్లు ఆర్&బి అధికారులు తెలిపారు. మంచినీళ్ల బావి సమీపంలో లైట్లు మార్పు, పోల్ మరమ్మత్తులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. బస్టాండ్ ప్రాంగణంలో సీసీ కెమెరాల లభ్యతపై సమీక్షించి, పార్కింగ్ ప్రాంతంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్‌ను ఆదేశించారు. సమీప ఆసుపత్రులకు తగినంత అంబులెన్సులు అందుబాటులో ఉండేలా డీఎంహెచ్‌ఓను సూచించారు. కొండగట్టు ప్రాంతంలో బీటీ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఆక్రమణలను తొలగించి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎన్ హెచ్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఎత్తైన బెర్మ్ తొలగించాలని ఆదేశించారు. జిల్లాలోని 8 బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ఆర్&బి శాఖ సమీక్ష జరిపింది. జగిత్యాలపెద్దపల్లి రోడ్డులో రెండు ప్రాంతాల్లో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. రాయపట్నంకోదాడ రోడ్డులో రూ.23 లక్షల అంచనాతో సాంకేతిక అనుమతులు పొందినట్లు పేర్కొన్నారు. చైతన్య పాఠశాల సమీపంలో రూ.21.50 లక్షల ప్యాకేజ్ పనులకు అనుమతి లభించిందని తెలిపారు. మెట్పల్లిరంగారావుపేట రోడ్డులో రూ.12 లక్షల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు. వెల్గటూర్ వంతెనపై విద్యుత్ స్తంభాల మార్పు అనంతరం రోడ్డు భద్రత పనులు చేపడతామని అధికారులు తెలిపారు. గొల్లపల్లి బైపాస్ రోడ్డులో భవాని బార్ సమీపంలో గుంతలు పూడ్చే పనులను తక్షణమే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు పక్కన పెరిగిన పొదలు, చెట్టు కొమ్మలను తొలగించాలని ఇంజినీరింగ్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రమాదాలకు దారితీసే కట్టింగ్ ప్రాంతాల్లో మొరం లేదా గ్రావెల్‌తో పూడ్చాలని ఆదేశించారు. ఎన్‌హెచ్-63, ఎన్‌హెచ్-563 రహదారులపై బ్లాక్ స్పాట్లను సమీక్షించారు. ఎన్‌హెచ్-63పై 27 ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు. ఎన్‌హెచ్-563లో 15 ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన చోట సైన్ బోర్డులు తక్షణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కోరుట్ల పట్టణంలో పాఠశాల జోన్లు, ముఖ్య కూడళ్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ అవసరమని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. మెట్పల్లిలో ఆరపేట వై-జంక్షన్, పాత బస్టాండ్ వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. పోలీసు శాఖ గుర్తించిన అదనపు ప్రమాద ప్రాంతాల్లో తక్షణ రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాలను తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో రోడ్డు భద్రత విషయంలో అన్నిరకాల చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు తమ తమ శాఖల ద్వారా చర్యలు చేపట్టి నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. యాదృచ్ఛిక వాహన తనిఖీలు నిర్వహిస్తూ, అవసరమైన కేసులను ఆర్టీఓకు పంపిస్తూ లైసెన్సు రద్దు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. హెల్మెట్ ధారణపై కఠిన అమలు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రాణ భద్రత

**పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**




రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల ప్రాణరక్షణ లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్అలైవ్" దశ2 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఈ సందర్భంగా ఓవర్‌టేకింగ్ నిబంధనలు, రాంగ్ రూట్ డ్రైవింగ్ నివారణ, ట్రాఫిక్ లేన్ క్రమశిక్షణపై వాహనదారులకు అవగాహన కల్పించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, తప్పు దిశలో ప్రయాణించడం, ట్రాఫిక్ లైన్లను పాటించకపోవడం వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓవర్‌టేకింగ్ ఎల్లప్పుడూ కుడి వైపు నుంచే చేయాలని, ఎడమ వైపు నుంచి వాహనాలను దాటడం ప్రమాదకరమని సూచించారు. ముందున్న వాహనాన్ని దాటే ముందు స్పష్టమైన దృశ్యం, తగినంత స్థలం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ తీవ్రమైన నేరమని, ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాలిడ్ వైట్ లైన్ ఉన్న ప్రాంతాల్లో లేన్ మార్చకూడదని, బ్రోకెన్ వైట్ లైన్ ఉన్న చోట మాత్రమే జాగ్రత్తగా ఓవర్‌టేకింగ్ చేయాలని వివరించారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు.

# సిఎస్ఆర్ నిధులతో గ్రామీణవిద్యాభివృద్ధికి చర్యలు

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**



జిల్లాలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా రంగ బలోపేతానికి సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో హిందూస్తాన్ కోకో కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామీణాభివృద్ధి, విద్యా సదుపాయాల విస్తరణ, నీటి భద్రత, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో సమాజ కేంద్రిత అభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యమన్నారు. ప్రాజెక్ట్ పరిధిలో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర విద్యాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంస్థల బలోపేతం, యువతతోపాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో స్థిరమైన అభివృద్ధికి ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రతినిధి ముకుంద్ త్రివేది, సిఎస్ఆర్ హెడ్ శ్వేత పునీత, తెలంగాణ ప్రజా వ్యవహారాల మేనేజర్ కె.కృష్ణ, జిల్లా వైద్యాధికారి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**

లైసెన్సుడు సర్వేయర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం 25 మంది సర్వేయర్లకు లైసెన్స్ పత్రాలు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకొని, పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జిల్లాకు చెందిన 66 మంది సర్వేయర్లకు లైసెన్సులు గతంలో అందజేసిందని గుర్తు చేశారు. గత ఏడాది జిల్లాకు చెందిన సివిల్ విభాగంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 50 రోజుల పాటు శిక్షణ ప్రభుత్వం అందించిందని, వారిలో శిక్షణ పూర్తి చేసుకొని పరీక్షలో పాస్ అయిన 25 మందికి లైసెన్స్ పత్రాలను అందించామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ పొందిన వారు అందరూ వారికి కేటాయించిన మండలాల్లో అందు బాటులో ఉండాలని, ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, నటరాజ్ సిబ్బంది ఉన్నారు.



# 25న బిఎంఎస్ ధర్నా

## భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్

**కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 23(ప్రజాజ్యోతి):**




భారతీయ మజ్దూర్ సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కరీంనగర్ లోని స్థానిక జిల్లా కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 25 బుధవారం రోజున దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ ల ముందు ధర్నా, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అన్ని జిల్లాలలో కార్మికులు పెద్ద సంఖ్య లో హాహారు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్,వివిధ యూనియన్ల నాయకులు నక్క అరుణ్, మధు, రవి, శ్రీనివాస్, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం యువకుడు మృతి

**ముస్తాబాద్, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):**

నామాపూర్ గ్రామానికి చెందిన బొమ్మెర చందు (తండ్రి: ఎల్లయ్య) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలంలోని గూడెం సమీపంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, చందు ఫిబ్రవరి 22వ తేదీ ఆదివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో తన బైక్‌పై ఇంటి నుంచి బయలుదేరాడు. గూడెం నుంచి ఆవునూరు వైపు వెళ్తుండగా గూడెం గ్రామం దాటి కొంతదూరం వెళ్లిన తరువాత గుర్తుతెలియని వాహనం అతని బైక్‌ను ఢీకొట్టినట్లు సమాచారం. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చందును స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం సిద్ధిపేటలోని లోహిత్ సాయి హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం సుమారు 1 గంటల సమయంలో ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి బొమ్మెర ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ముస్తాబాద్ ఏఎస్ఐ తెలిపారు.